VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 06 అక్టోబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 82

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి: ఉత్తమ్

## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల



2లో

9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ

మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ

## కోర్టుకు ఈడుస్తాం

రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

రైతులను మోసం చేసి ఆగం పట్టించారు

మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు

కందుకు రైతు ధర్నాలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



2లో



## మూసీ బాధితులకు పూర్తి అండ

రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు

మూసీ బాధితులకు పూర్తి అండ

వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం

రెండులక్షలపైన ఉన్న

రుణాలు చెల్లిస్తే..

2 లక్షలు చెల్లిస్తాం

పేదల కోసం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం

కాకా జయంతి సభలో

సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్ల్‌ఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రబుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు

- మిగతా 2వ పేజీలో

## రుణమాఫీపై చర్చకు సిద్ధమా

### హరీష్ రావుకు జగ్గారెడ్డి సవాల్

### కెసిఆర్‌ను తీసకుని రావాలని షరతు



**హైదరాబాద్:** రుణమాఫీ అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుండగా.. రుణమాఫీతో రైతులను కాంగ్రెస్ మోసం చేసిందంటూ బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. ఈ అంశంపై ప్రతీరోజు ఇరుపార్టీల నేతలు ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుతూనే ఉన్నారు. తాజాగా రుణమాఫీ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. రుణమాఫీకి సంబంధించి మాజీ మంత్రి హరీష్‌రావుకు జగ్గారెడ్డి ఛాలెంజ్ విసిరారు. రుణమాఫీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా అంటూ సవాల్ చేశారు. రుణమాఫీపై రైతులతో చర్చ చేద్దామని.. ఎల్లిగాడు, మల్లిగాడు కాకుండా కేసీఆర్ చర్చకు రావాలన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి చర్చకు నేను తీసుకువస్తాను.. కేసీఆర్‌ను ఒప్పించి తీసుకువచ్చే కెపాసిటీ హరీష్‌కు ఉందా. అక్కడ, ఇక్కడ భయమైతే సిద్దిపేటలోనే చర్చ పెట్టు. మేం పబ్లిసిటీ దగ్గర ఫెయిల్ అయ్యాం. బీఆర్ఎస్ పార్టీ పబ్లిసిటీ దగ్గర పాస్ అయింది. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని మేమే చెప్తున్నాం. హరీష్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆర్థిక శాఖను కేసీఆర్ దివాళా తీశారు. కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో 8 కిస్తీల్లో లక్ష రుణమాఫీ చేయలేకపోయారు. రుణమాఫీ అందని రైతులకు ఏ కారణాల వల్ల అందలేదో వివరాలు తెప్పించమని అధికారులకు సీఎం

ఆదేశించారని

వెల్లడించారు. ఏ మొహం పెట్టుకొని హరీష్ ఢిల్లీ వెళ్లి దీక్ష చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేసీఆర్ ఎక్కడ ఉంటే అక్కడ నేను దీక్ష చేస్తా.. నిజమైన మోసం చేసిన కేసీఆర్ ఇంటి ముందు నేనే దీక్ష చేస్తా. హరీష్ ఢిల్లీలో దీక్ష చేసిన రోజే నేను కేసీఆర్ ఇంటి దగ్గర వెళ్లి దీక్ష చేస్తాను.

## మూసి, హైడ్రా ఒక "మహా యజ్ఞం".

హైడ్రా ఆపితే హైదారాబాద్ మరో వయనాడ్ అవుతుంది.

జిల్లాలకు హైడ్రాను విస్తరిస్తాం.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో చిట్ చాట్.

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, అక్టోబర్ 5:**

మూసి, హైడ్రా ఒక మహా యజ్ఞం అని, అది ఎవ్వరు ఆపిన ఆగదని, హైడ్రా ఆపితే హైదరాబాద్ మరో వాయనాడ్ అవుతుందని టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. హైడ్రాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింపచేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 15 వందల చెర్వులు కబ్జా చేసిందని అన్నారు. శనివారం నిజమాబాద్ నగరంలో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ కార్యక్రమంలో పలు విషయాలు వెల్లడించారు.

రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్ కు త్వరలో చోటు దక్కుతుందని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు మరో మెడికల్ కళాశాలను ఏర్పాటు కోసం కృషి చేస్తానని, డిచ్పల్లిలోని సీఎంసీ భవనంలో నూతన కాలేజీ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. 2025 నాటికి మెడికల్ కాలేజీ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని, జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు అధ్యయనం కొనసాగుతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పారు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ జాబితాలో ఉండాలని, కొందరి అసమర్థత వల్ల అవకాశం దక్కలేదన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు మాట తప్పారు అని అన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా హైడ్రా వదిలిపెట్టదని తమ కుటుంబ సభ్యులైన, పార్టీ నాయకులైనా కబ్జా చేస్తే కూల్చి వేయాల్సిందేనని తేల్చి చెప్పారు.





2లో

## దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

ఇప్పటికే వరుస ఎన్‌కౌంటర్లలో 171 మంది హతం

ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

## హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం



2లో

ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు

ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడి

## యాదాద్రిలో వైభవంగా గిరిప్రదక్షిణం

**యాదగరిగుట్ట:** యాదాద్రి పుణ్యక్షేత్రంలో శనివారం ఉదయం భక్త జనులు 'గిరి ప్రదక్షిణ' చేపట్టారు. యాదాద్రీశుడైన నారసింహుడి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఈ గిరి ప్రదక్షిణ నిర్వహించింది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. తొలుత వైకుంఠ ద్వారం వద్ద పూజలు చేసి ప్రదక్షిణలో పాల్గొన్నారు.





2లో

## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

ప్రభుత్వాపై సుప్రీంకోర్టు ఆగ్రహం

# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

**ఖమ్మం:** దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మావోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో భారీగానే మావోయిస్టుల మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దుల్లో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని మాడ్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇన్‌ఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

**న్యూఢిల్లీ:** రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతను చూపలేమని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

**ముంబై:** ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లలో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.
పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం



**న్యూఢిల్లీ:** హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేలు ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్- 55, బీజేపీ- 26, ఐఎన్‌ఎల్డీ 2-3, జేజేపీ 0-1, ఇండిపెండెంట్లు 3-5 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే 46 సీట్లు కైవసం చేసుకోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ప్రకటించింది. తన ప్రత్యర్థి బీజేపీపై 7 నుంచి 8 శాతం ఓట్ల ఆధిక్యత ప్రదర్శించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి 45 శాతం, బీజేపీకి 38 శాతం, ఐఎన్‌ఎల్డీ-బీఎస్పీ కూటమికి 5.2 శాతం, ఆప్ పార్టీకి 1 శాతం, జేజేపీకి 1 శాతం లోపు, ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. సీఎం ఎవరైతే బాగుంటుందన్న అంశంపైనా ప్రజలు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ వైపే మొగ్గు
చూపారు. సీఎల్పీ లీడర్ భూపీందర్ సింగ్ హూడాకు 39 శాతం, సిట్టింగ్ సీఎం నయాబ్ సింగ్ సైనీకి 28 శాతం, కాంగ్రెస్ ఎంపీ కుమారీ సెల్జాకు 10 శాతం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు 6 శాతం మంది ఈ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలని మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయని సర్వే నివేదికలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు ప్రభావితం చేశాయని అంచనా వేసింది. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ తెలిపింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. వీటికి తోడు.. నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది. ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే హర్యానా ప్రజలు పట్టం గట్టినట్లు చెబుతున్నాయి. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. హర్యానాలో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్ దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయి-. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు కీలకపాత్ర పోషించాయి. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని -పీపుల్స్ పల్స్ వెల్లడించింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి-. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది.

# కోర్టుకు ఈడుస్తాం



## రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు

**హైదరాబాద్:** కాంగ్రెస్.. రైతు రుణ మాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చి ఆ పార్టీ మోసం చేసిందన్నారు. రైతు బంధు ఎగ్గొట్టి, మూసి పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు?.. మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ.2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు?.. అవ్వ, తాతలకు నెలకు రూ.4 వేలు ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు?.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? .. మూసీ సుందరీకరణ పేరుతో రూ.లక్ష 50 వేల కోట్ల లూటిఫికేషన్‌కు తెరతీసిన ఘనుడు ఎవరు? అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. బతుకమ్మ పండుగ వేళ గ్రామాల్లో చెరువు వద్ద లైట్లు పెట్టడానికి, పరిశుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి డబ్బుల్లేని పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ అంటే గిట్టదా..పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురాల్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి. రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించు కునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది..? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం..? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను ఇవ్వలేదు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా..?' అని కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

రంగారెడ్డి: దిక్కుమాలిన మాటలు, రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో
చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధానం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷-లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పింద్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పింద్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.

# మూసీ బాధితులకు పూర్తి అండ



ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.
బీఆర్‌ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమిని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్‌ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్‌ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్‌ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్‌ఎస్(టీఆర్‌ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి: ఉత్తమ్


**హైదరాబాద్:** తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు త్వరలో బియ్యం ఎగుమతి చేయనున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాల భవన్ నుంచి ఫిలిప్పీన్స్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి రోజేర్స్‌తో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాణ్యత పరమైన కారణాల వల్ల గత కొన్నేళ్లుగా భారత్ నుంచి ఫిలిప్పీన్స్ బియ్యం దిగుమతి చేసుకోవడం లేదనే విషయం ప్రస్తావనకు వచ్చిందని మంత్రి అన్నారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరగడంతో పాటు నాణ్యత మెరుగుపడినందున బియ్యం ఎగుమతిపై చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు.

# తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి

**తిరుమల:** తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తంముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

**నిజామాబాద్:** ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఇదో వ్యసనంగా మారింది. ముఖ్యంగా యువత దీని ఉచ్చులో పడుతోంది. విచ్చలవిడిగా సెల్ ఫోన్ వాడకంతో అందులో యాప్‌లత ద్వారా ఎంతోమంది మోసపోయి, ఇల్లుగుల్ల చేసుకుంటున్నారు. సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇలా తమతో పాటు కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. ఇలాంటి వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగ్‌కు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండడం లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరికి ఆస్తులు అమ్మినా సరిపోనంతగా అప్పులు పేరుకుపోయి.. చివరికి కుటుంబం ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగిపోయాయి. తాజాగా నిజామాబాద్ ఘటనే ఇందుకు నిదర్శనం. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సురేశ్, హేమలత దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి హరీశ్ అనే ఒక్కగానొక్క కుమారుడు ఉన్నాడు. అతణ్ని మంచిగా చదివించి ప్రయోజకుడిని చేయాలని తల్లిదండ్రులు భావించారు. అందుకు అనుగుణంగానే హరీశ్‌ను చదివించేందుకు రాత్రింబవళ్లు వ్యవసాయం చేస్తూ కష్టపడుతున్నారు. అయితే కుమారుడు మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లాడు. ఎప్పుడూ ఫోన్ చూసుకుంటూ ఉండేవాడు. ఎంత మందలించినా వినిపించుకునేవాడు కాదు. దీంతో చేసేదేమీ లేక వారు చెప్పడం మానేశారు. అయితే అలా చేయడమే కుటుంబం మొత్తం ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందని ఆ రోజు వారు ఊహించి ఉండరు. ఎప్పుడూ ఫోన్ చూస్తుండే హరీశ్ సులభంగా డబ్బులు సంపాదిద్దామని అనుకున్నాడు. పైగా ఎప్పుడూ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు సోషల్ మీడియాలో కనిపిస్తుండడంతో వాటికి బాగా ఆకర్షితుడయ్యాడు. అనుకున్నదే తడవుగా బెట్టింగులు పెట్టడం మొదలుపెట్టాడు. అదే క్రమంలో దానికి బానిసగా మారిపోయాడు. దాన్ని ఆడకుండా ఉండలేకపోయాడు. అలా వందలు, వేలు, లక్షల్లో పెట్టి అప్పుల పాలయ్యాడు.



# సిఎం సహాయనిధికి చెక్కు అందచేత

హైదరాబాద: ముఖ్యమంత్రి సహాయనిధికి ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కంపెనీ ప్రతినిధులు అల్లూరి శ్రీనివాస్, పరుచూరి మురళీ కృష్ణ, కేఎస్ రామారావు, ఎం.చంద్రారెడ్డి చెక్‌ను అందజేసారు.







# స్నేహసొసైటీ"లో బతుకమ్మ వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 5:**

నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ ప్రాజెక్టు లో పనిచేస్తున్న ఆయా విభాగాల సిబ్బంది తో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి పండుగను జరుపుకున్నారు. బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటను ఆడారు. దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ దివ్యంగా పాఠశాల నిర్వాహకులు, సిబ్బంది మాట్లాడుతూ, తెలంగాణ లో జరుపుకునే పండుగలు బోనాల, బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్నేహ సొసైటీ అంటేనే స్నేహితుల మధ్య పండుగను జరుపుకోవడం, ఇంట్లో కన్న ఇక్కడ జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంటుందని అన్నారు. స్నేహ సొసైటీలో స్నేహితులందరితో సంతోషంగా బతుకమ్మను అందరం కలిసి రంగు రంగుల పూలతో పేర్చి బతుకమ్మ ఆడడం సంతోషంగా ఉందని అన్నారు. స్నేహ సొసైటీలో దివ్యాంగుల పాఠశాల సిబ్బంది మరియు అందుల పాఠశాలలోని సిబ్బంది మరియు టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న మహిళ సిబ్బందితో ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సుజాత, స్నేహ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మొయిజ్ అహ్మద్, స్నేహ సొసైటీ ప్రాజెక్ట్ లోని ఆయా విభాగాల్లోని సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న సీఎం కప్ క్రీడల టార్చ్ రిలే.

## - స్వాగతం పలికి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 5**

: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్-2024 క్రీడా పోటీల టార్చ్ రిలే శనివారం సాయంత్రం నిజామాబాద్ కు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ టార్చ్ రిలేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. క్రీడాకారులు, ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బంది, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. టార్చ్ రిలేను చేతబూని, పులాంగ్ చౌరస్తా నుండి ప్రధాన వీధుల గుండా పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ర్యాలీ జరిపారు. ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



గ్రామ స్థాయి వరకు క్రీడలను విస్తరింపజేసి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సి.ఎం. కప్ పోటీలను ను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే సీఎం కప్ పోటీల గురించి క్రీడాకారులకు తెలిసేలా విస్తృత ప్రచారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, ముఖ్య పట్టణాలు, నగరాల మీదుగా టార్చ్ రిలే నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా క్రీడాకారులు సీ.ఎం కప్ పోటీలలో ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టార్చ్ రిలే కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త కె.మధు, సంబంధిత శాఖల అధికారులు, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిజిఎచ్ ను వైద్య విధాన పరిషత్ కమిషనర్ పరిశీలన.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 5:**

తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలకు అందించే ఆరోగ్య సదుపాయాలను పరిశీలించడం కోసం, జిల్లాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించారు. అందులో భాగంగా, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్ శనివారం జిజి హెచ్ ను సందర్శించారు. ముఖ్యంగా సీజనల్ జ్వరాల మీద ప్రత్యేక దృష్టితో ఫీవర్ వార్డు, ఇతర వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సూపరింటెండెంట్‌డాక్టర్ ప్రతిమ రాజ్,





పవర్ పాయింట్ ద్వారా ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమాచారాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ రాజశ్రీ, డిసిహెచ్ శ్రీనివాస్, సర్వేలియన్స్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ లకు కుటుంబం బలి.




**బెట్టింగ్ లకు బానిసైన కొడుకు, అప్పుల పాలైన కుటుంబం. కొడుకుతో సహా తల్లిదండ్రుల ఆత్మహత్య.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 5:**

ఆన్లైన్ బెట్టింగుకు బానిసైన యువకుడు, కుటుంబాన్ని అప్పుల పాలు చేశాడు. సుమారు 18 లక్షల వరకు కావడంతో, అప్పు తీర్చలేక, అవమానం భరించలేక తల్లి తండ్రితో పాటు యువకుడు శుక్రవారం రాత్రి ముగ్గురు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వడ్డేపల్లి గ్రామానికి చెందిన రంగనేని సురేష్, భార్య హేమలత, కుమారుడు హరీష్ కుటుంబం గత 20 సంవత్సరాల నుండి వ్యవసాయంతో పాటు కిరాణా షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కుమారుడు హరీష్ ఆన్లైన్ బెట్టింగ్ ల కోసం అప్పులు చేశాడు. దీనితో తల్లిదండ్రులు గతంలో 20 గుంటల భూమిని అమ్మి అప్పులను చెల్లించారు. అయినా కుమారుడు తీరుమారక మళ్ళీ అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగ్లతో సుమారు 18 లక్షలు అప్పులు చేశాడు. అప్పుల వారు, ఆన్లైన్ వారి ఒత్తిడి పెరగడంతో నలుగురిలో తిరగలేక మనస్తాపం చెంది శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు వారి ఇంట్లో చీరల సహాయంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానికులు శనివారం ఉదయం ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వంశీకృష్ణ రెడ్డి ఘటన స్థలం చేరుకొని, మృత దేహాలను ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్క సారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మహిళా శక్తి క్యాంటీన్" ప్రారంభం.



**వేగుచుక్క న్యూస్, అక్టోబర్ 5:**

రాష్ట్ర ప్రభుత్వం, మహిళా సాధికారత కోసం ప్రవేశ పెట్టిన "మహిళ శక్తి" పథకం జిజిఎచ్ లో శనివారం ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ అదేశాల మేరకు సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్ "మహిళా శక్తి క్యాంటీన్" ను ప్రారంబించారు.



# సౌదీ ఎడారి నుంచి స్వదేశానికి నిర్మల్ జిల్లావాసి

## సీఎం చొరవతో సౌదీ బాధితుడు రాథోడ్ నాందేవ్‌కు విముక్తి

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు రాథోడ్ నాందేవ్.

**హైదరాబాద,:** కువైట్ – సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్‌కు క్షేమంగా చేరుకున్నాడు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజమాని హింసను తట్టుకోలేకపోతున్నానని, నిత్యం నరకం అనుభవిస్తున్నానని, ఎడారి నుంచి నన్ను రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్ ఎంబసీలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేసి నాందేవ్ ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. ఈ సందర్భంగా మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ లతో పాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికే మెజార్టీ

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ లేదా కూటమికి మెజారిటీ రాదని, అయితే జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశాలున్నాయని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్‌లో అధికారానికి 46 సీట్లు గెలుచుకోవాల్సి ఉండగా, ఏ రాజకీయ పార్టీ మెజారిటీ మార్క్‌ను చేరుకోలేదని 'పీపుల్స్ పల్స్' అంచనా వేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 33 నుంచి 35 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలవనుందని, బీజేపీకి 23 నుంచి 27 సీట్లతో రెండో పెద్ద పార్టీగా అవతరించనుందని పేర్కొంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 13-15 సీట్లు, పీడీపీ 7-11 సీట్లు, ఇతరులు 4-5 సీట్లు గెలుచు కుంటారని అంచనా వేసింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు వచ్చేశాయ్.. పదేళ్ల తరువాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ విజయ సాధిస్తుందనే అంచనాలను ప్రకటించేశాయ్.. ప్రజలు ఏ పార్టీకి జై కొట్టారు.. ఏ పార్టీ అత్యధిక సీట్లు సాధించనుంది.. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.. వంటి పూర్తి వివరాలను ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ రిపోర్ట్‌లో పీపుల్స్ పల్స్ సర్వే ప్రకటించేసింది. ఈ సంస్థ జమ్మూ కశ్మీర్, హర్యానాలో సర్వే నిర్వహించింది. హర్యానాలో కాంగ్రెస్‌దే గెలుపు అని అంచనా వేసింది. అలాగే జమ్మూ కశ్మీర్‌లోనూ నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమిదే హవా అని తేల్చింది. జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తరువాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది.

వేగుచుక్క
ఆదివారం 06 అక్టోబర్ 2024






# రజనీ ఆరోగ్యమే మాకు ముఖ్యం దర్శకుడు లోకేశ్ కనగరాజ్



సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం కంటే తమకు సినిమా ఎక్కువేమీ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి అనారోగ్యం విషయంలో 'కూలీ' టీమ్‌పై వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ మొత్తం పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే మాకు షూటింగ్ ముఖ్యం కాదు. కాబట్టి ఏదైనా విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే ఇలాంటి వార్తలు రాయాలని కోరుతున్నానంటూ లోకేశ్ కనగరాజ్ చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత రజనీకాంత్ తిరిగి 'కూలీ' సెట్లోకి అడుగుపెడతారని లోకేశ్ తెలిపారు.

# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా



ఎన్టీఆర్ ఆసక్తికర విషయాలు వెల్లడి కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు
. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు రూ.405 కోట్లు వసూలు చేసింది.


# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

## కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



# తెలుగు సినిమా అంతా నా వెనక నిలబడింది: నాగ్



'నేను ఎప్పుడూ కూడా చాలా బలమైన వ్యక్తినని అనుకుంటూ ఉంటాను. ఇక నా కుటుంబ రక్షణ విషయానికి వస్తే, నేనొక సింహాన్ని. అదృష్టవశాత్తూ మొత్తం తెలుగు చలనచిత్ర పరిశ్రమ మాకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చింది. ఇది మా నాన్నగారి గొప్పతనం, ఆశీస్సులుగా భావిస్తున్నాను అంటూ తాజాగా కింగ్ నాగార్జున నుండి ఓ మెసేజ్ వచ్చింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదస్పద కామెంట్స్ ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. కేటీఆర్‌ని టా÷-గ్గ్÷ట్ చేసే క్రమంలో ఆమె అక్కినేని ఫ్యామిలీపై కూడా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యామిలీ అంతా రెస్పాండ్ అయింది. అక్కినేని ఫ్యామిలీనే కాదు.. మొట్టమొదటిసారి తెలుగు సినిమా ఇండస్ట్రీ కూడా ఒక్క తాటిపైకి వచ్చి కొండా సురేఖ కామెంట్స్‌ని ఖండించారు. కొందరైతే ఆమెపై ధ్వజమెత్తారు కూడా. ఈ విషయంపై మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. కింగ్ నాగార్జునకు ఇండస్ట్రీ మొత్తం సపోర్ట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఇదే నాగార్జున గతంలో ఒకసారి తెలుగు సినిమా ఇండస్ట్రీ కష్టాలలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కామెంట్స్‌ని నెటిజన్లు బయటికి తీస్తున్నారు. ఏపీకి వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని ఎన్ని ముప్పుతిప్పలు పెట్టాడో తెలిసిందే. మరీ ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల విషయంలో దారుణంగా ప్రవర్తించి, సామాన్యుడికి వినోదం అందాలంటూ నానా యాగీ చేశారు. ఆ టైమ్‌లో నాగార్జున సినిమా విడుదలవుతుండగా.. ఓ రిపోర్టర్‌లో ఈ టికెట్ల ధరలతో మీకు ఇబ్బంది లేదా? అంటే నాకేం ఇబ్బంది లేదు.. నా సినిమాకు ఆ టికెట్ల ధరలు ఓకే అంటూ.. ఇండస్ట్రీ అంతా ఇబ్బంది పడుతున్న సమయంలో నా దారి నాదే అనేలా స్పందించారు.

# తొలినాళ్లలో ఎంతో కష్టపడాల్సి వచ్చింది: తృప్తి



'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రీ. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు. చదువులో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు. అప్పటికి నేను నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నా. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇక్కడికి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను. 'లైలా మజ్నూ' సమయంలో సెట్స్‌లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే భాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని' అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం త్రిప్తి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. విద్యాబాలన్, మాధురీదీక్షిత్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు 'ధడక్ 2' లోనూ త్రిప్తి కనిపించనున్నారు.

# మతాంతర వివాహంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా

## నటి ప్రియమణి మనోగతం



దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని ప్రియమణి చెప్పారు.

# స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఆల్ఫా




యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఆదిత్య చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతోన్న ఈ భారీ యాక్షన్ శివరావెల్ దర్శకుడు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది. అలియాభట్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో శార్వారి కీలక పాత్ర పోషిస్తున్నది. అలియా, శార్వారీ ఇందులో సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారని, స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం దర్శకుడు శివ్ రావెల్ ప్రతిభకు అద్దం పడుతుందని మేకర్స్ చెబుతున్నారు. స్టన్నింగ్ విజువల్స్, ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులతో అద్భుతంగా 'ఆల్ఫా' ఉంబోతున్నదని మేకర్స్ పేర్కొన్నారు.